క్లుప్తంగా

మట్టి తరలింపును అడ్డుకున్న రైతులు

చిల్లకూరు: మండలంలోని ముత్యాలపాడు పంచాయతీ చంద్రగుంటలో బుధవారం మట్టి తవ్వకాలు చేపడుతుండడంతో ఆ గ్రామ రైతులు యంత్రాలను అడ్డుకున్నారు. నాంచారమ్మపేట సమీపంలో ఉన్న చంద్ర గుంట కింద సుమారు 15 ఎకరాల వరకు సాగు అవుతోంది. ఇందులో మట్టిని తవ్వుకుని తరలించుకునేలా ఇరిగేషన్ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు అనుమతులు మంజూరు చేశారు. వీరు రైతులను సంప్రదించకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు చేపట్టేందుకు సిద్ధం కావడంతో రైతులు అడ్డుకుని తవ్వకాలను నిలిపి వేశారు. గూడూరు ఏఎంసీ డైరెక్టర్ డీ దిలీప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కే రామిరెడ్డి, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

అనుమతులు తప్పనిసరి

కోట: వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వాకాడు సీఐ హరికృష్ణ తెలిపారు. గురువారం కోటలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారులకు అడ్డంగా విగ్రహాలు ఏర్పాటు చేయకూడదన్నారు.

బహిరంగ వేలం నేడు

కోట: మండలంలోని గూడలిలో ఉన్న శ్రీభీమేశ్వరస్వామి దేవస్థానం భూముల కౌలుకు సంబంధించి గురువారం గూడలిలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖ ఈఓ శశాంక్‌కుమార్ బుధవారం తెలిపారు. గూడలిలో సర్వే నంబర్ 81–1లో 9 ఎకరాలు, 81–2లో 8.62 ఎకరాలు, 81–3లో 10.62 ఎకరాలు, 225, 227లోని 133.64 ఎకరాలకు మూడేళ్లకు లీజు హక్కులు పొందడానికి వేలం పాటలు జరుపుతున్నట్లు తెలిపారు.

పోలేరమ్మ ఆలయానికి రూ.1.94 లక్షల రాబడి



నాయుడుపేటటౌన్: పోలేరమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు బుధవారం చేపట్టారు. హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ 1,94,499 ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ గూడూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస బాబు తెలిపారు. సీవీ రామన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు కానుకలను లెక్కించారు. నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ జీ సిద్ధయ్య, పెదకాపు ఏ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు డీ చెంచుకిషోర్ శెట్టి పాల్గొన్నారు.

భవనాల తొలగింపు

చిల్లకూరు: సాగరమాల రహదారి నిర్మాణం పనుల్లో భాగంగా వరగలి క్రాస్ రోడ్డులో ఉన్న భవనాలను బుధవారం ఆ రోడ్డు కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు తొలగించారు. జాతీయ రహదారి వరగలి క్రాస్ రోడ్డు నుంచి తూర్పుకనుపూరు వరకు సుమారు 36.65 కిలోమీటర్ల దూరం నిర్మించే సాగరమాల పనులను కాంట్రాక్ట్ సంస్థ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా వరగలి క్రాస్‌లో రోడ్డుకిరువైపులా ఉన్న భవనాలను తొలగించారు.

ఉపాధ్యాయునికి సన్మానం



రాపూరు: మండలంలోని సిద్దవరం ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ రాపూరు ఎస్సీకాలనీ ఎంపీపీఎస్‌కు సర్దుబాటులో భాగంగా బదిలీ అయిన గౌస్‌మొహిద్దీన్‌ను ఆ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం షకీల పాల్గొన్నారు.

బియ్యం దుకాణంపై దాడులు



వెంకటగిరిరూరల్: పట్టణంలోని బజారువీధిలో ఉన్న బియ్యం దుకాణంలో తునికల కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ భరత్‌కుమార్ బుధవారం దాడులు చేశారు. దుకాణంలోని రికార్డులు, తూనికలు వివరాలు, ఎమ్మార్పీని పరిశీలించి నిబంధనల లేకపోవడంతో ఆ షాపుపై కేసు నమోదు చేశారు. అపరాధ రుసం విధించారు.

అదనంగా పోలింగ్ బూత్‌లు



వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీలో మరో 2 పోలింగ్ బూత్‌లు పెరగనున్నాయని ఈఆర్వో కోదండరామిరెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన రాజకీయపార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు 1400 ఓట్లు పరిమితి విధించడంతో వెంకటగిరిలో ప్రస్తుతం ఉన్న 44 బూత్‌లతోపాటు మరో రెండు అదనంగా పెరగనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమా.. పేదలకు ధీమా

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ బీమా పథకం పేదలకు భరోసా ఇస్తోంది. పేద కుటుంబ యజమానికి ఏదైనా జరిగితే, అతనిపై ఆధారపడి జీవించే కుటుంబ సభ్యుల పరిస్థితి ఊహించలేం. ఆ కుటుంబం బతుకు గడవడం గగనం. ప్రమాదాల్లో గాయపడి అంగవైకల్యం పొందిన వారి పరిస్థితి అయితే మరీ దయనీయం. ఇలాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పేదలకు ఉచిత వైఎస్సార్ బీమా పథకం అమలు చేస్తోంది. ఈ పథకంతో ఇప్పటికే పలువురికి ప్రయోజనం చేకూరింది.

- అర్హులకు వైఎస్సార్ బీమా అమలు
- వెంకటగిరి నియోజకవర్గంలో 2,045 మందికి లబ్ధి

సైదాపురం: నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. తాజాగా కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే వారిని ఆదుకునేందుకు మరో పథకాన్ని రూపొందించింది. ఆ కుటుంబం వీధిన పడకుండా ఆదుకునేందుకు ఉచిత వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇలాంటి పథకం గతేడాది వరకు ఉండేది. ప్రస్తుతం దాన్ని నిలిపివేయడంతో రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ప్రీమియం భరిస్తూ వైఎస్సార్ బామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకానికి తెల్ల రేషన్‌కార్డు అర్హతగా నిర్ణయించింది. బీమా అమలు బాధ్యత డీఆర్‌డీఏలోని బీమా విభాగం చేపడుతోంది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో వలంటీర్లు సర్వే కూడా పూర్తి చేశారు. వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం, రాపూరు, కలువాయి, బాలాయపల్లె, వెంకటగిరి, డక్కిలి మండలాల్లో ఇప్పటి వరకు సుమారు 2,046 మందికి వైఎస్సార్ బీమా నగదును వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నేరుగా ప్రభుత్వం జమ చేసింది.

బీమాతో ఉపయోగాలివీ..

- వైఎస్సార్ బీమా పథకం ఉండి, 18–50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న లబ్ధిదారులు సహజ మరణం పొందితే రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణం, పూర్తి అంగవైకల్యం పొందిన వారికి రూ.5 లక్షలు బీమా లభిస్తోంది.
- 50–70 ఏళ్ల మధ్య వారు ప్రమాదం కారణంగా మరణం, పూర్తి అంగవైకల్యం పొందిన వారికి రూ.3 లక్షలు వారి వారసులకు అందజేస్తారు.

75 వేల మందికి ప్రయోజనం

వైఎస్సార్ ఉచిత బీమాతో వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం, రాపూరు, కలువాయి, డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాల్లో సుమారు 75 వేల మందికి ప్రయోజనం కలుగుతోంది. ఏ రాష్ట్రప్రభుత్వం చేయని విధంగా నిరుపేదలకు సామాజిక భద్రతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డులు కలిగిన కుటుంబాలకు ఈ బీమా వర్తింపజేస్తోంది. వీరిలో జన్‌ధన్ బ్యాంకు ఖాతాలున్న వారిని, లేనివారిని నమోదు చేసే సర్వేను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో వలంటీర్లు చేపడుతున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేశారు.



బీమా నగదును అందజేస్తున్న సచివాలయ సిబ్బంది(ఫైల్)

పథకానికి అర్హతలివీ..

- రాష్ట్రంలో తెల్ల రేషన్‌కార్డుదారుడిగా ఉండాలి. ఇంట్లో సంపాదించే వ్యక్తిగా ఉన్న భర్తకు బీమా లభిస్తుంది. భార్యాపిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు నామినీలుగా ఉంటారు.
- భర్త చనిపోయిన చోట భార్య కుటుంబాన్ని పోషిస్తే ఆమె పేరున బీమా ఉంటుంది. పిల్లలు, వృద్ధులు నామినీలుగా ఉంటారు.
- ఉమ్మడి కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు కుటుంబ పోషకులుంటే వారిలో పోషించే వ్యక్తిని ఆ కుటుంబం నిర్ణయించుకుంటుంది.
- గ్రామీణ ప్రాంతాల్లోని వారు ఆదాయం నెలకు రూ.10 వేలు, పట్టణ ప్రాంతాల వారికి ఆదాయం నెలకు రూ.12 వేలు ఉండాలి.
- వయస్సు 18–70 ఏళ్ల మధ్య ఉండాలి.
- మాగాణి భూమి మూడెకరాలు లేదా మెట్ట భూమి పదెకరాలు కన్నా తక్కువ ఉన్న వారు అర్హులు.
- పాలసీదారులకు గుర్తింపు కార్డులు ప్రభుత్వం విడుదల చేస్తుంది.
- బీమా నమోదు చేసుకున్న వారికి ఆ పథకాన్ని వర్తింపజేస్తారు.



సర్వే చేస్తున్న వలంటీర్

ప్రత్యేక యాప్ ద్వారా నమోదు పూర్తి



వైఎస్సార్ బీమాకు అర్హులైన తెల్లరేషన్ కార్డుదారులను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను పూర్తి చేశాం. వలంటీర్ల ద్వారా క్షేత్రస్థాయిలో ఈ సరే చేట్టి, పూర్తి కూడా చేశాం. అర్హులైన పేదలందరికీ వైఎస్సార్ బీమాను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాం.
– వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, సైదాపురం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ గురవయ్య

గూడూరురూరల్: ప్రజా సమస్యల పరిష్కారమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గురవయ్య అన్నారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గూడూరు మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా ఆర్బీకేల ద్వారా గ్రామాల్లోనే రైతులకు ఎరువులు, విత్తనాలు అందించేలా వ్యయసాయశాఖ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు యామిని మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. గూడూరు మండలంలో అభివృద్ధి పనులకు సంబంధించి జెడ్పీ నుంచి రూ.32 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. తహసీల్దార్ బి.లీలారాణి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఈఓపీఆర్డీ జితేంద్రకుమార్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన

దొరవారిసత్రం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఏఎన్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు



గూడూరు: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న ఈయూ నాయకులు, ఉద్యోగులు

గూడూరురూరల్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌కు ఉద్యోగ సంఘాలతో సమానంగా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు బుధవారం గూడూరులోని ఆర్టీసీ డిపో వద్ద ఆ యూనియన్ ఉద్యోగులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షుడు వైవీ నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.సుబ్రమణ్యంరాజు, డిపో చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సుబ్బారావు, తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిలానీ, బి.చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌కు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక గుర్తింపును అధికారికంగా ఇవ్వడంతో బుధవారం వాకాడు ఆర్టీసీ డిపో వద్ద ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి పి చంద్రయ్య, అధ్యక్షుడు సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌రావు, దుగ్గలూరు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

'నేతన్న నేస్తం' ఘనత సీఎం జగనన్నదే



చేనేతలకు మగ్గం పరికరాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్ : చేనేత కార్మికులకు నేతన్న నేస్తం అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. చెన్నూరులో చేనేతలకు చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో రూ.41.16 లక్షల వ్యయంతో 256 మందికి మగ్గాలకు సంబంధించిన ఆధునిక పరికరాలను బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలు ఆర్థిక అందజేస్తున్నారన్నారు. జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి జి.వెంకట్రామ్ మాట్లాడుతూ మగ్గాలను ఆధునికీకరణకు పరికరాలు అందజేశామన్నారు. అనంతరం చెన్నూరు బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఏర్పాటు చేసిన మెట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏడీఓ సుబ్బానాయుడు, నాయకులు ఎస్ శ్రీనివాసులు రెడ్డి, ఎం చంద్రమోహన్‌రెడ్డి, రాజేష్‌యాదవ్, జీ శంకరయ్య, కే శేషాద్రి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోట: బస్సుపై నుంచి పడి నెల్లూరులో చికిత్స పొందుతున్న దిలీప్‌కుమార్(43) బుధవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ పుల్లారావు తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు.. కోట మహాలక్ష్మమ్మ వీధికి చెందిన దిలీప్‌కుమార్ కోట ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ నెల 6వ తేదీన వాకాడు డిపోకు చెందిన బస్సుపై ఎక్కి లగేజీ వేస్తున్న క్రమంలో బస్సు కదలడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. గాయపడిన అతన్ని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని మామయ్య అంబరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పోషకాహారంతో ఆరోగ్యం

గూడూరురూరల్: పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబీ అన్నారు. చెన్నూరు సెక్టార్ పరిధిలోని అయ్యవారిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పోషకాహారంతో గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఏసీడీపీఓ జ్యోతి, సూపర్‌వైజర్ శివజ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రసన్న, శంకరమ్మ, సుబ్బరత్నమ్మ, రమాదేవి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంతో అన్నివేళలా ఆదాయం

చిల్లకూరు: ప్రకృతి వ్యవసాయంతో నిత్యం చేతిలో నగదు ఉంటుందని ప్రకృతి వ్యవసాయం మోడల్ మెంటర్ నరేంద్రరెడ్డి అన్నారు. మండలంలోని కడివేడు పంచాయతీ ఎంసీ కండ్రిగ సమీపంలో రాధాకృష్ణ అనే రైతు పొలంలో సాగులో ఉన్న నిమ్మలో అంతర్ పంటగా 11 రకాల పండ్లు, కూరగాయల పెంపకం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే క్రమంలో చిన్న సన్న కారు రైతులకు కూరగాయల సాగుతో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కూరగాయల సాగులో నిత్యం నగదు ఉంటుందని, అందుకే ఏటీఎం మోడల్ అని పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల, సుహర్లత, కృష్ణయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడు!



లబ్ధిదారుకు నమస్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: ప్రజా శ్రేయస్సు కోసం మాట ఇచ్చాడంటే.. చేసి చూపించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 25వ వార్డు కాంపాళెంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ... సమస్యలు సావధానంగా వింటూ పరిష్కారం దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సుభావలి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు ఏ శంకరయ్య, ఏ శ్రీనివాసులు, వహిద, నేతలు సురేష్, రామయ్య, నాగభూషణం, చెంచుప్రసాద్, అంజనదేవి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బాలాయపల్లి మండలంలోని అంబలపూడి, వెంకటరెడ్డిపల్లెలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి పథకాల లబ్ధిని వివరిస్తూ లబ్ధిదారులకు బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్‌రెడ్డి, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వీ కార్తీక్‌రెడ్డి, మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య, నేతలు దేవిక చౌదరి, ఎం గోపికృష్ణారెడ్డి, రాంబాబు, బాబిరెడ్డి, శంకర్, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరనాథ్‌రెడ్డికి నేదురుమల్లి పరామర్శ



హరనాథ్‌రెడ్డిని పరామర్శిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

ఓజిలి: మండలంలోని మానమాల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత హరనాథ్‌రెడ్డి, ఆయన సతీమణి శోభారాణి, కుమారుడు సాయి వెంకటేష్‌రెడ్డిని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. హరనాథరెడ్డి అన్న వెంకటసుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో నేదురుమల్లి మానమాల గ్రామంలోని హరనాథ్‌రెడ్డికి ఇంటికి వెళ్లి వెంకట సుబ్బారెడ్డి చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. అనంతరం హరనాథ్‌రెడ్డిని పరామర్శించారు. ఈయన వెంట ఐటీవింగ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఓజిలి: లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

ఓజిలి: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఓజిలి సచివాలయంలో కొత్త పింఛన్లను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 98 శాతం హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఎంపీపీ అరుణారెడ్డి, నాయకులు ఎం సుబ్బారావు, మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, రఘురామరాజు, వేణురెడ్డి, పీ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికొంత మందికి లబ్ధి

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో మరికొంత మందికి లబ్ధి చేకూరుతుందని ఎంపీటీసీ సభ్యురాలు పీ మాధవి అన్నారు. మండలంలోని చింతవరం సచివాలయంలో బుధవారం ఆమె సర్పంచ్ జే సుగుణమ్మతో కలసి నూతన పింఛన్లను పంపిణీ చేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీలోని జువ్వలపాళెం సచివాలయం వద్ద కొత్తగా మంజూరైన పింఛన్‌లను బుధవారం ఏఎంసీ చైర్మన్ టీ జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యంరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కౌన్సిలర్ డీ లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ ప్రసన్నకుమార్ రెడ్డి, జీ మాధవయ్య, కార్యదర్శి సీహెచ్ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరులో..

సైదాపురం: మండలంలోని ఊటుకూరు సచివాలయంలో బుధవారం నూతనంగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపీపీ తికాల భాస్కర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తనియాలిలో..

దొరవారిసత్రం: తనియాలిలో కొత్తగా పింఛన్లను వైఎస్సార్ సీపీ నాయకులు చేతుల మీదుగా సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు. నాయకులు ఏ భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి, వీఆర్వో మురళి పాల్గొన్నారు.

కారూరులో..

తడ: కారూరు సచివాలయంలో బుధవారం సర్పంచ్ నిత్య సుందర్‌రెడ్డి కొత్త పింఛన్ల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కే రఘురెడ్డి, ఎంపీడీఓ ఆమోసుబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, నాయకులు మునుస్వామిరెడ్డి, రామలింగం, ఏజీ మురుగన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలోని నెలబల్లి సచివాలయ పరిధిలో కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ నగదుతోపాటు ధ్రువపత్రాలను ఎంపీపీ శేఖర్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుమోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని పలువార్డుల్లో కొత్త పింఛన్లను ఆయా వార్డు కౌన్సిలర్లు పంపిణీ చేశారు. 21వ వార్డు కౌన్సిలర్ జి ఢిల్లీబాబు, 14వ వార్డు కౌన్సిలర్ శంకరయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ పి సుబ్బారావు, 20 వార్డు కౌన్సిలర్ కల్లు మల్లీశ్వరి లబ్ధిదారులకు నగదు అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం



చిల్లకూరు: షాట్‌పుట్ వేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ, జెడ్పీటీసీ సభ్యుడు



రాపూరు: వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చిల్లకూరు: క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం చేకూరుతుందని ఎస్‌ఐ గోపాల్ అన్నారు. చిల్లకూరు జెడ్పీ హైస్కూలులో బుధవారం జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్యతో కలసి ఆయన మండల స్థాయి క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి, షాట్‌పుట్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుకునే సమయంలోనే తాము ఏమి ఆటలు ఆడగలమనే విషయాన్ని గుర్తించుకుని, పాఠశాలలోని పీఈటీల ద్వారా వాటిలో శిక్షణ పొందితే విజయలక్ష్యాలను చేరుకునే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఫూఫ్, హెచ్‌ఎం కోదండరామయ్య, క్రీడా పోటీల మండల కన్వీనర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

రాపూరు: మండలస్థాయిలో పాఠశాలల్లో బుధవారం నుంచి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలోని కండలేరు డ్యాం, వేపినాపి, సిద్ధవరం, గుండవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో బుధవారం వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు.



గూడూరు రూరల్‌లో..

అట్టహాసంగా క్రీడాపోటీలు

గూడూరురూరల్ : పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మండలస్థాయి అండర్–14, అండర్–17 విభాగాల అథ్లెటిక్ పోటీలను బుధవారం ఎంఈఓ కాంచన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడాపోటీల మండల కన్వీనర్ వి.ఆర్.శివకుమార్, హెచ్‌ఎం భారతి, మాధవీలత, శ్రీనివాసులు, మున్వర్‌బాషా, పీడీలు కరీముల్లాఖాన్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

తడలో..

తడ: మండల స్థాయి క్రీడాపోటీలను బుధవారం తడ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ మల్లికార్జునరావు పోటీలను ప్రారంభించారు.

నేడు డక్కిలిలో క్రీడా పోటీలు

డక్కిలి: మండల కేంద్రంలోని ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో 67వ స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.